ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నేటి ప్రపంచంలో అంతర్జాతీయ సహకారం కేవలం దౌత్యపరమైన ఎంపిక మాత్రమే కాదని, ప్రపంచ శాంతి, భద్రత, సమృద్ధికి ఒక వ్యూహాత్మక అవసరమని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.
2. భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
3. రాజ్యాంగ హక్కులు ఉల్లంఘించబడినప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.
4. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈరోజు ప్రారంభం కానున్న బ్రిక్స్ సాంప్రదాయ, దేశీయ క్రీడల ప్రదర్శన 2026ను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రారంభిస్తారు.

---------------------------------

**VICE PREZ - INTERNATIONAL COPERATION**

నేటి ప్రపంచంలో అంతర్జాతీయ సహకారం కేవలం దౌత్యపరమైన ఎంపిక మాత్రమే కాదని, ప్రపంచ శాంతి, భద్రత, సమృద్ధికి అది ఒక వ్యూహాత్మక అవసరమని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ కోర్సులో మాట్లాడుతూ.... ఉప రాష్ట్రపతి పంచుకున్న ఆసక్తులను గుర్తించి, గౌరవించి వాటిని సామూహిక చర్యగా మార్చడంలోనే ప్రపంచ సహకారం ఉందని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి ప్రపంచ సమస్యలకు సమిష్టి స్పందనలు చాలా అవసరమని ఆయన అన్నారు. 'వసుధైక కుటుంబకం' అనేది భారతదేశానికి కేవలం ఒక నినాదం మాత్రమే కాదని రాధాకృష్ణన్

చెప్పారు. ఏ దేశంలోనైనా ఏదైనా విపత్తు, విషాదం సంభవించినప్పుడు సహాయం అందించడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.

**NSD**

**-------------------------**

**PM-CHENNAI SCHOOL ADDRESS**

భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. చెన్నైలో జరిగిన జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ మోదీ... తయారీ రంగం విస్తరణ - యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించిందని తెలిపారు. దేశ రక్షణ రంగ ఎగుమతులు 50 రెట్లు పెరిగాయని, ఇంజనీరింగ్ ఎగుమతులు కూడా కొత్త రికార్డులను సృష్టించాయని పేర్కొన్నారు. 2014 నుండి ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగినట్లు తెలిపారు. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేయడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. యువతకు దేశంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, వారి సామర్థ్యాన్ని గుర్తించి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. యువత వినూత్న ఆలోచనలు, పరిష్కారాలు కేవలం భారత్ భవిష్యత్తునే కాకుండా ప్రపంచ భవిష్యత్తును కూడా తీర్చిదిద్దుతాయని అన్నారు. సమిష్టి కృషితో దేశ ఆశయాలను సాధించవచ్చని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు.

**Byte - PM MODI**

**NSD**

**-------------------------**

**MEA VESSEL ATTACK**

హార్ముజ్ జలసంధి ప్రాంతంలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడిని భారత్ ఖండించింది. భారతీయ నావికుల భద్రత, రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతని విదేశాంగ మంత్రిత్వ శాఖ చెప్పింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై మళ్లీ మళ్లీ జరుగుతున్న దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడులు ఇప్పటికే అస్థిరంగా ఉన్న పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని పేర్కొంది. తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించాలని, చర్చలు, దౌత్య మార్గాల

ద్వారా ప్రస్తుత సంఘర్షణకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరాన్ని భారత్ పునరుద్ఘాటించింది. వాణిజ్య నౌకలు, నావికులు, పౌర మౌలిక సదుపాయాలపై దాడులు తక్షణమే నిలిచిపోవాలని, సముద్రపు నావిగేషన్ స్వేచ్ఛ, సజావుగా సాగే సముద్ర వాణిజ్యం కొనసాగేలా చూడాలని భారత్ కోరింది.

**NSD**

-------------------------

**CJI - HUMAN RIGHTS**

రాజ్యాంగ హక్కులు ఉల్లంఘించబడినప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ మానవ హక్కుల కమిషన్ 33వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ ఆయన.... ప్రతి పౌరుడికి గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయంతో పాటు రాజ్యాంగం విస్తృతమైన వాగ్దానాలు చేసిందని పేర్కొన్నారు. మానవ హక్కుల కమిషన్లు ఫిర్యాదులను విచారించాలని, వ్యవస్థాపరమైన లోపాలను గుర్తించాలని, లేదంటే వెలుగులోకి రాకుండా పోయే ఆందోళనలకు సంస్థాగత గుర్తింపు లభించేలా చూడాలని చెప్పారు.

**Byte - Justice Suryakant**

మానవ హక్కులు మానవ గౌరవంతో ముడిపడి ఉన్నాయని, వాటిలో ఆరోగ్య సంరక్షణ, ఆహారం, ఆశ్రయం, జీవనోపాధి, స్వచ్ఛమైన వాతావరణం పొందడం వంటివి ఉన్నాయని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణను బలోపేతం చేయడంలో, న్యాయం, గౌరవం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడంలో కమిషన్ తన సేవలను కొనసాగిస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఇండియా మొబైల్ అప్లికేషన్ ప్రారంభం కావడం వల్ల కమిషన్ మరింత సులభంగా అందుబాటులోకి వస్తుందని, పౌరులు తమ ఫిర్యాదులను దాఖలు చేయడానికి, వాటి పురోగతిని ట్రాక్ చేయడానికి, సమాచారాన్ని సులభంగా పొందడానికి వీలవుతుందని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**MANDAVIYA - BRICS SPORTS**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈరోజు ప్రారంభం కానున్న బ్రిక్స్ సాంప్రదాయ, దేశీయ క్రీడల ప్రదర్శన 2026ను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రారంభిస్తారు. భారత దేశ బ్రిక్స్ అధ్యక్షతన, గుజరాత్ ప్రభుత్వ సహకారంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ క్రీడలను నిర్వహిస్తోంది. తమ సాంప్రదాయ, దేశీయ క్రీడా పద్ధతులను ప్రదర్శించడానికి బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధుల బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి. క్రీడల ద్వారా దేశాల మధ్య వారసత్వ సంరక్షణ, ప్రజల మధ్య సహకారాన్ని పెంపొందించడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**CJI - INDIA BLOCK MEETING**

భారతదేశంలోని ప్రతి సాధారణ పౌరుడికి, ఎన్నికైన ప్రతినిధికి సుప్రీంకోర్టు తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరి నుండి వచ్చే పిటిషన్లనైనా స్వాగతిస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ప్రతి భారతీయ పౌరుడికి కోర్టును ఆశ్రయించే హక్కు ఉందని, వారి ఆందోళనలను విచారించి చట్టప్రకారం తగిన న్యాయం అందిస్తామని స్పష్టం చేశారు.

**NSD**

-------------------------

**RIYADH ATTACK**

సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై నిన్న మరో దాడి జరిగింది. ఈ దాడిలో జరిగిన నష్టం, గాయపడిన వారి వివరాలపై అంచనా వేస్తున్నట్లు జనరల్ అథారిటీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలిపింది. అంతకుముందు, కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఒక క్రూయిజ్ క్షిపణిని గాలిలో అటకాయించి ధ్వంసం చేసినట్లు సౌదీ నేతృత్వంలోని కూటమి తెలిపింది.

**NSD**

-------------------------

## PM NAVRATRI SECOND DAY

నవరాత్రుల రెండో రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రుల రెండవ రోజు తపస్సు, త్యాగం, సంకల్పానికి చిహ్నమైన అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికీ ధైర్యం, ఆత్మనిగ్రహం లభించాలని ప్రధాని ఆకాంక్షించారు.

**NSD**

-------------------------

## PM VIJAYARAJE SCINDIA TRIBUTE

రాజమాత విజయరాజే సింధియా జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ సేవ పట్ల ఆమె చేసిన త్యాగం, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలనే సంకల్పానికి ఆమె ఆదర్శాలు, ఆలోచనలు కొత్త శక్తిని ఇస్తాయని మోదీ అన్నారు.

**NSD**

-------------------------

## RAJNATH - RAM MANOHAR LOHIA

సామాజిక తత్వవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా వర్ధంతిని పురస్కరించుకుని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయ సమగ్రత, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం డాక్టర్ రామ్ మనోహర్ లోహియా సాగించిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను నిర్మూలించడానికి, జాతీయ ఐక్యతను పటిష్టం చేయడానికి రామ్ మనోహర్ లోహియా నిరంతరం శ్రమించారని కొనియాడారు.

**NSD**

-------------------------

## IMD WEATHER

న్యూఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఈరోజు ఉదయం భారీ వర్షం కురిసింది. రేపటి వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. హరియాణా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహేలలో కూడా ఈరోజు ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

-------------------------

**GAURAV DP-I 12.10.2026**

**CJI - HUMAN RIGHTS**

Chief Justice of India Justice Suryakant has said that courts must intervene when constitutional rights are violated. Addressing the 33rd foundation day of NHRC in New Delhi, Justice Suryakant said, Constitution has made expansive promises to every citizen, including of dignity, equality, liberty and justice. He said, Human Rights Commissions must investigate complaints, identify systemic failures and ensure that concerns which may otherwise remain invisible receive institutional attention.

**(Byte - Justice Suryakant)**

Justice Suryakant said that human rights are closely linked to human dignity and include access to healthcare, food, shelter, livelihood and a clean environment. He expressed confidence that the Commission will continue to strengthen human rights protection and promote justice, dignity and accountability. He highlighted that the NHRC had registered more than 24 lakh cases and disposed of over 23 lakh cases during the past 33 years, achieving a disposal rate of over 98 per cent. Chief Justice said that the launch of the NHRC India mobile application will make the Commission more accessible and enable citizens to file complaints, track their progress and access information easily. He said, the Commission's intervention in cases involving custodial torture or deaths, bonded labour, industrial exploitation, and protection of rights of marginalised communities

illustrates this role.

**<><>DIPENDRA/1109 HRS**

**GAURAV DP-I 12.10.2026**
**PM VIJAYARAJE SCINDIA TRIBUTE**

Prime Minister Narendra Modi has paid tributes to Rajmata Vijayaraje Scindia on her birth anniversary. In a social media post, the Prime Minister said her sacrifice and dedication towards national service continue to inspire everyone. He added that her ideals and thoughts will infuse new energy into the resolve to build a developed India.

**ANKIT/ 0959**

**GAURAV DP-I 12.10.2026**

**CJI - INDIA BLOCK MEETING**

Chief Justice of India, Justice Suryakant has said that the doors of the Supreme Court are open to everyone and any petition from any common citizen or member of an elected body is welcome. He said that every Indian citizen has the right to approach the court, and the court will hear their concerns and grant relief whatever is due under the law. Responding to the INDIA Bloc’s demand for a meeting, Justice Surya Kant said he had received a letter yesterday requesting an appointment and had replied last night, explaining why he was unable to meet them.

(**Byte - Suryakant)**

**<><>DIPENDRA/ANURAG/1137 HRS**

**GAURAV DP-I 12.10.2026**
**VICE PREZ - INTERNATIONAL COPERATION**

Vice President CP Radhakrishnan today said that in the interconnected world, international cooperation is not merely a diplomatic choice but it is a strategic necessity for peace, security and prosperity of the world. Addressing the 66th National Defence College Course in New Delhi, Mr Radhakrishnan said that the essence of global collaboration lies in recognizing and respecting shared interests and converting them into collective action. He added that global problems like climate change and terrorism demand collective response.

**(BYTE - CP Radhakrishnan) - In GNR Mail**

Mr Radhakrishnan highlighted that Vasudev Kutumakam is not just a slogan for India. He added that India emerges as one of the first country to offer help whenever any disaster or tragedy occurs in any other nation. The Vice President said, India aims to become the most powerful nation in the world not to dominate others or dictate others but to ensure that no country dictates terms to India.

**<><>SAMARTH/DIPENDRA/1210 HRS**

**SHUKLA MP-I 12.10.2026**

**RAJNATH - RAM MANOHAR LOHIA**

Defence Minister Rajnath Singh has paid tributes to socialist thinker and freedom fighter Dr Ram Manohar Lohia on his death anniversary today. In a social media post, Mr Singh said that the life of Dr Ram Manohar Lohia serves as an inspiration for the struggle for political integrity, social justice, and the rights of the deprived. He added that Dr Ram Manohar Lohia continuously strove to eliminate the inequalities prevalent in society and to strengthen national unity. The Defence Minister emphasized that Dr Ram Manohar Lohia's ideas continue to guide all today toward building an inclusive society.

**SAMARTH/0737**

**SHUKLA DP-I 12.10.2026**

**PM NAVRATRI SECOND DAY**

Prime Minister Narendra Modi has extended greetings on the occasion of the second day of Navratri today. In a social media post, Mr Modi said that the second day of Navratri is dedicated to the worship of Goddess Brahmacharini, the symbol of penance, sacrifice, and resolve. The Prime Minister wished that Goddess Brahmacharini bless everyone with courage and self-control.

**SAMARTH/0829 HRS**

**SHUKLA MP-I 12.10.2026**
**IMD WEATHER**

Heavy rainfall hit parts of New Delhi this morning. According to Indian Meteorological Department (IMD), thunderstorms and lightning conditions will continue over the National Capital till tomorrow.

Weather agency also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh and Chhattisgarh today. Similar weather conditions are expected over Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Kerala, and Mahe for the day. Meanwhile Strong Surface Winds are expected over Andhra Pradesh during the next two days.

Met Department said that conditions are becoming favourable for further withdrawal of Southwest Monsoon from some more parts of Eastern India and Northern Peninsula, and many parts of Northeast India during next 24 hours.

**SAMARTH/0654**